# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

https://epaper.telanganaveena.com/

DYNAMIC 5:00PM

మంగళవారం / 04.06.2024 https://telanganaveena.com/ epaper.telanganaveena.com


ఏపీలో విజయం సాధించినందుకు ఫోన్ చేసి చంద్రబాబు నాయుడుకి అభినందనలు తెలిపిన నరేంద్ర మోడీ





# జూన్ 9న చంద్రబాబు ప్రమాణస్వీకారం!

తెలంగాణవీణ, ఏపీ బ్యూరో

ఏపీలో ఎన్డీయే కూటమి చరిత్ర తిరగరాసే విజయం దిశగా సాగుతోంది. 160సీట్లలో అధిక్యత సాధించిన కూటమి భారీ విజయం నమోదు చేయటం ఖాయంగా కనిపిస్తోంది. జనసేన పోటీ చేసిన 21అసెంబ్లీ స్థానాల్లో 20చోట్ల ఆధిక్యత సాధించగా 2ఎంపీ స్థానాల్లో ఆధిక్యత ప్రదర్శిస్తోంది. 2019లో భారీ విజయం సాధించిన వైసీపీకి ఈసారి ప్రతిపక్ష హోదా కూడా దక్కుతుందో లేదో అన్న పరిస్థితి నెలకొంది.ఈ క్రమంలో టీడీపీ అధినేత చంద్రబాబు 4వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ మేరకు ఎన్నికల ఫలితాలకు ముందే డేట్ అనౌన్స్ చేసిన టీడీపీ ఇప్పుడు చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఫిక్స్ చేసే పనిలో పడారు. జూన్ 9న అమరావతిలో చంద్రబాబు ప్రమాణ స్వీకారం ఉంటుందని పార్టీ శ్రేణులు ఏర్పాట్లకు సిద్ధమవుతున్నారు.







## కంటోన్మెంట్ బైపోల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేష్ విజయం




తెలంగాణవీణ, హైదరాబాద్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బై ఏలక్షన్ లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేష్ గెలుపొందారు. ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి నివేదితపై 13 వేల మెజారిటీతో గెలుపొందారు. 2023లో జరిగిన సాధరణ ఎన్నికల్లో కంటోన్మెంట్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా లాస్య నందిత పోటీ చేసి గెలుపొందారు. ఫిబ్రవరిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె మృతి చెందారు. దీంతో కంటోన్మెంట్ అసెంబ్లీ సెగ్మెంట్ కి బై ఎలక్షన్ అనివార్యం అయ్యింది. కాంగ్రెస్ నుంచి శ్రీ గణేష్, బీఆర్ఎస్ నుంచి దివంగత సాయన్న చిన్న కూతురు నివేదిత, బీజేపీ నుంచి వంశతిలక్ పోటీ పడ్డారు.

## తెలంగాణ లోక్ సభ ఎలక్షన్స్ - 2024

హైదరాబాద్‌లో అసదుద్దీన్ (ఎంఐఎం)కు 3.15 లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యం
సికింద్రాబాద్‌లో కిషన్‌రెడ్డి (బీజేపీ)కి 65 వేలకు పైగా ఓట్ల ఆధిక్యం
మల్కాజ్‌గిరిలో ఈటల (బీజేపీ)కు 3.14 లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యం
చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి (బీజేపీ)కి 1.27 లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యం
మహబూబ్‌నగర్‌లో డి.కె.అరుణ (బీజేపీ)కు 10 వేలకు పైగా ఓట్ల ఆధిక్యం
నాగర్‌కర్నూల్‌లో మల్లు రవి (కాంగ్రెస్)కి 82 వేలకు పైగా ఓట్ల ఆధిక్యం
మెదక్‌లో రఘునందన్‌రావు (బీజేపీ)కు 34 వేల ఓట్లకు పైగా ఆధిక్యం
కరీంనగర్‌లో బండి సంజయ్ (బీజేపీ)కు 1.86 లక్షల ఓట్ల ఆధిక్యం
పెద్దపల్లిలో గడం వంశీకృష్ణ (కాంగ్రెస్)కు 1.26 లక్షల ఓట్ల ఆధిక్యం
నిజామాబాద్‌లో అర్వింద్ (బీజేపీ)కు 1.28 లక్షల ఓట్ల ఆధిక్యం

## ఈ గెలుపు చరిత్రలో నిలిచిపోతుంది



తెలంగాణవీణ, ఏపీ బ్యూరో

ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి భారీ విజయాన్ని సాధించింది. ఊహించని రీతిలో విక్టరీ దిశగా సాగిపోతుంది. ఇక పిఠాపురంలో జనసేన అధినేత పవన్‌కల్యాణ్ భారీ విజయం నమోదు చేశారు. 70 వేలకు పైగా మెజార్టీతో విజయం సాధించారు. దీంతో జనసేన కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు సంబరాలు చేసుకుంటున్నారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబు ట్విట్టర్ వేదికగా స్పందించారు. "సరికొత్త రాజకీయ మలుపుగా ఈ గెలుపు చిరస్థాయిగా చరిత్రలో నిలిచిపోతుంది. ఈ గెలుపు జనం గెలుపు. జనసేనాని గెలుపు. విజనరీ చంద్రబాబు గెలుపు. భరతమాత ముద్దు బిడ్డ గొప్ప నాయకుడు నరేంద్ర మోడీ గెలుపు. నాయకుడి పిలుపుతో మార్పు కోసం పాటుపడిన ప్రతి పౌరుడి గెలుపు. కూటమి విజయానికి పాటుపడిన ప్రతి కార్యకర్తకి, ప్రతి జనసైనికుడికి వీరమహిళకి నా ధన్యవాదాలు, శుభాభినందనలు." తెలుపుతున్నట్లు నాగబాబు పేర్కొన్నారు.

## లోక్‌సభ ఎన్నికల్లో ఖాతా తెరవని బీఆర్ఎస్

2014లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి రాష్ట్రాన్ని ఏలిన కె.చంద్రశేఖర్ రావు ఇంటి బాట పడుతున్నారు. అయితే.. భారత రాష్ట్ర సమితి (BRS) లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 పార్లమెంటరీ స్థానాల్లో ఒక్కటి కూడా గెలిచే అవకాశం కనిపించడం లేదు. కనీసం ఆధిక్యం దరిదాపుల్లోకి కూడా బీఆర్ఎస్‌కు చెందిన నేతలు రాకపోవడం గమనార్హం. తెలంగాణలో ఈ లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్య పోటీ నెలకొంది. ఒక్కొక్కటి ఎనిమిది స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. మిగిలిన సీటు, హైదరాబాద్, AIMIM యొక్క కంచుకోట, ఇక్కడ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆధిక్యంలో ఉన్నారు.ఎన్నికలకు చాలా కాలం ముందు నుండే బీఆర్ఎస్ పార్టీపై బలహీనతలు స్పష్టంగా కనిపించాయి. బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్, బీజేపీల్లోకి వలసలుగా వెళ్లారు. అయితే.. ఇరువర్గాలు వారికి ముక్తకంఠంతో స్వాగతం పలికారు. బీజేపీ జాబితాలో 10 మందికి పైగా పేర్లు బీఆర్ఎస్ మాజీ సభ్యులే. కాంగ్రెస్ కూడా కొత్తవారి పట్ల ఉదారంగా వ్యవహరించింది.2019లో కూడా, మిస్టర్ రావు పార్టీ 17 లోక్‌సభ స్థానాల్లో తొమ్మిది స్థానాల్లో ఆధిపత్యం చెలాయించింది. బీజేపీకి నలుగురు, కాంగ్రెస్‌కు ముగ్గురు, అసదుద్దీన్ ఒవైసీకి చెందిన ఏఐఎంఐఎంకు ఒకరు వెళ్లారు. రాష్ట్ర సమస్యల నుండి నాయకుడి జాతీయ ఆకాంక్షల వైపు దృష్టి మళ్లినట్లుగా చూస్తే, ఇది ఓటర్లకు బాగా నచ్చలేదని పార్టీలో చాలా మంది ప్రైవేట్‌గా చెప్పారు. ఢిల్లీ మద్యం కేసులో కేసీఆర్ కుమార్తె కె కవిత ప్రమేయంతో సహా అవినీతి ఆరోపణలు దీనికి కారణంగా మారయని చర్చ జరుగుతోంది.

## నాసిక్ లో కూలిన ఎయిర్ ఫోర్స్ విమానం.. పైలట్, కో పైలట్ సేఫ్



తెలంగాణవీణ,జాతీయం

మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో భారత వైమానిక దళం (ఐఏఎఫ్) సుఖోయ్ ఫైటర్ జెట్ మంగళవారం ఓ పొలంలో కూలిపోయినట్లు అధికారులు తెలిపారు. కాగా.. ఈ ప్రమాదం భారీ నుంచి పైలట్, కో–పైలట్ ఇద్దరూ సురక్షితంగా బయటపడ్డారు. స్వల్ప గాయాలు కావడంతో వారిని హెచ్ఏఎల్ ఆసుపత్రికి తరలించారు. శిరస్‌గావ్ గ్రామ సమీపంలోని పొలంలో విమానం క్రాష్ అయిందని నాసిక్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ డీఆర్ కరాలే తెలిపారు. ప్రమాదం జరిగిన తర్వాత భారత వైమానిక దళం, హెచ్ఏఎల్ సెక్యూరిటీ, టెక్నికల్ యూనిట్ల బృందాలు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించాయి.